'పది' పరీక్షలకు 99.73 శాతం హాజరు

● కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 22: పదో తరగతి పరీక్షలు 2వ రోజు జిల్లావ్యాప్తంగా ప్రశాంతంగా జరిగాయి. పలు వురు అధికారులు పరీక్షల నిర్వహణపై పర్య వేక్షించారు. కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా యం త్రా ంగం ఏ ర్పా ట్లు చేసింది. పరీక్ష ఉ ద య ం 9:30గంటలకు ప్రా ర ం భ ం కానుండగా విద్యా ర్థులు వారి తల్లిదం డ్రులతో ఉదయం 8:30గంటలకే కేంద్రాలకు చేరుకు న్నారు. అరగంట ముందు నుంచి గదుల్లోకి అనుమతించారు. శనివారం 60 పరీక్ష కేంద్రాల్లో నిర్వ హించిన సెకండ్ లాంగ్వేజ్ (హిందీ) పరీ క్షకు మొత్తం 12,771 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా.. 12,736 మంది మాత్రమే రాశారు. 99.73 శాతం హాజరు నమో దైు. కలెక్టర్ విజయేందిరబోయి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం తెలంగాణ కూడళి సమీపంలోని మోడ్రన్ సాకర్యాలు వస తులు పరిశీలించారు. పరీక్షకు హాజ రైు విద్యార్థుల వివరాలను చీఫ్ సూపరిం టి డెంట్‌ల ద్వారా అడిగి తెలుసుకు న్నారు. కేంద్రాల పరిధిలో జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలని, పోలీస్‌లు ఎప్ప టికప్పుడు అప్రమత్తంగా ఉండి పరీక్షలు సవ్యంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్పీ జానకి బోయపల్లిగేట్ సమీపంలోని పోలీసు ట్రై ఉన్నత పాఠశాల, తెలం గాణ కూడళి సమీంలోని తక్షశిల, అపెక్స్ హైస్కూల్‌ను ఆకస్మి కంగా తనిఖీ చేసి భద్రతా ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పరీక్ష కేంద్రం లోని విద్యార్థులు, ఇన్విజిలేటర్లు, ఏఎన్ఎంలు, వాటర్‌స్టాప్, స్కూల్ సిబ్బంది ఎవరైనా సరే ఎట్టి పరిస్థితుల్లోనూ ఎగ్జామ్ హాల్ లోకి మొబైల్ తీసు క్లెడం నిషేధమన్నారు. ప్రతి చిన్న అంశాన్ని సైతం నిశితంగా పర్యవేక్షించాలని పోలీసు సిబ్బంది, అధికారు లకు సూచించారు. అదనపు కలెక్టర్-1, డీఈవో-7, ఏసీఈ-3, ఫ్లయింగ్ స్క్వాడ్స్-26, జిల్లా స్థాయి పరిశీలకుడు-1 కేంద్రం తనిఖీ చేశారు.

మోడల్‌బేసిక్ ఉన్నత పాఠశాలలో పరీక్ష రాసి వస్తున్న విద్యార్థినులు

షాషాబ్‌గుట్ట హైస్కూల్‌లో సూచనలు చేస్తున్న కలెక్టర్ విజయేందిరబోయి

హిందీ పేపర్ చాలా ఈజీగా వచ్చిందంటూ సంతోషాన్ని పంచుకుంటున్న విద్యార్థినులు

నీటిని సృష్టించలేం-సంరక్షించుకోగలం

● కలెక్టర్ విజయేందిరబోయి

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 22: నీటిని సృష్టించలే మని, సంరక్షించుకోగలమని, జల వనరుల నిర్వహణ, సంర క్ష ణపై అవగాహన అవసరమని కలెక్టర్ విజయేందిరబోయి అన్నారు. శనివారం కలెక్ట రేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వ హించిన 'ప్రపంచ జల వనరుల దినోత్సవం-2025' వర్క్‌షా ప్‌కు ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. భూగర్భ జల వనరు లను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. జీవితంలో నీరు ప్రముఖ పాత్ర పోషిస్తుందని, భూగర్భజలాలు తగ్గడంతో పంటలు ఎండిపోవడం, తాగునీటి సమస్య వస్తుంద న్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, భూగర్భ జల వనరుల శాఖ డీడీ రమా డేవి, డీఆర్‌డీవో నర్సిములు, డీఎఫ్‌వో సత్యనారాయణ, ఉద్యానశాఖ అధికారి వేణుగోపాల్, డీపీఆర్వో శ్రీనివాస్, జియాల జ్జీలు లావణ్య, ధీర జ్‌కుమార్, ద్వారకానాథ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పనులను వేగవంతం చేయాలి

నారాయణ పేట టౌన్, మార్చి 22: కోస్గి అర్బన్ డెల ప్‌మెంట్ నిధులతో జిల్లాలో చేపట్టాల్సిన పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులకు ఆదేశించారు. శనివారం కలెక్ట రేట్‌లో మద్దూర్, గుండుమాల్, కొత్తపల్లి, కోస్గి మండలాల అభివృద్ధికి సంబంధించి మంజూ రైు నిధులతో చేపట్టాల్సిన పను లపై నారాయణపేట, వికారాబాద్ జిల్లాల అధికారులతో సమీ క్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చేప డు తున్న అభివృద్ధి పనుల్లో అధికారులు తమ శాఖలకు నిర్దేశిం చిన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలన్నారు. కోస్గి, మద్దూర్ మండలాల పరిధిలో మద్దూర్ నుంచి లింగాల్‌ఛేడ్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం, పేట నుంచి మద్దూర్ వరకు రోడ్డు విస్తరణ, రావుల్‌పల్లి నుండి మద్దూర్ వరకు బీటీ రోడ్డు నిర్మా ణాలు ఏ దశలో ఉన్నాయో తెలుసుకున్నారు. ఆయా మండ లాల్లో విద్యుత్ శాఖ పరంగా ఏర్పాటు చేయాల్సిన సబ్ స్టేషన్‌లు, రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు ఇరు వైపుల విద్యుత్ స్తంభాల ఏర్పాట్ల గురించి చర్చించారు. మద్దూర్, గుండుమాల్, కొత్తపల్లి, కోస్గి మండలాల్లో మిగిలి పోయిన వారిలో అర్హులను గుర్తించి వారికి గృహ జ్యో తి అమలు చేయాలన్నారు. సమావేశంలో పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీనివా స్ రెడ్డి, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ వసం త్‌నాయక్, ఈఈ శ్రీధర్‌రెడ్డి, డీఈ రాములు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

పార్లమెంట్‌లో ప్రసంగించేందుకు చక్కటి అవకాశం

● సెలెక్షన్ జ్యూరీ కమిటీ మెంబర్, ఏడీసీవో టైటస్‌పాల్
● ఉమ్మడి జిల్లా నుంచి 10 మంది రాష్ట్రస్థాయికి ఎంపిక

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 22: పార్లమెం ట్‌లో పాల మూరు యువత తమ గళాన్ని విని పించేందుకు వికసిత్ భారత్ కార్యక్రమం ఓ చక్కటి అవకాశమని సెలెక్షన్ జ్యూరీ కమిటీ మెంబర్, జిల్లా సహాయ సహకార అధికారి టైటస్‌పాల్ అన్నారు. శనివారం మహ బూబ్‌నగర్ ఎంవీఎస్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ డిగ్రీ, పీజీ కళాశాలలో వికసిత్ భారత్-2025లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లా డారు. రాష్ట్రస్థా యిలో విజయం సాధించిన వారికి మాత్రమే ఈ అరుదైన అవకాశం లభిస్తుంద న్నారు. పాల మూరు బిడ్డలుగా పార్ల మెం ట్‌లో ప్రసంగించాలని ఆకాం క్షించారు. అంతకు ముందు ఉమ్మడి జిల్లాలోని మహ బూ బ్‌నగర్, నారాయణపేట, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగుళాంబ-గద్వాల, నారాయణపేట జిల్లాల్లోని యువతీ యువకులు వికసిత్ భారత్ యూత్ ఫెస్టివల్ పోటీల్లో 134మంది పాల్గొని తమ ప్రతిభా పాటవాలు ప్రదర్శించారు. 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' అంశంపై అత్యుత్తమంగా మాట్లాడిన 10 మంది యువతను రాష్ట్ర స్థా యికి జ్యూరీ కమిటీ సభ్యులు ఎంపిక చేశారు. మాజీ ఎమ్మెల్యే, మాజీ జెడ్పీ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డిమాట్లాడుతూ.. యువత వికసిత్ భారత్-2047ని నిర్మించాలన్నారు. కార్యక్రమంలో ఎంవీఎస్ కళాశాల ప్రిన్సిపాల్, వికసిత్ భారత్ నోడల్ అధికారి డా.కె.పద్మావతి, జిల్లా యువజన అధికారి కోటానాయక్, రాములు, అరవిం డ్‌కుమార్, ఎన్ఎ స్ఎస్ ప్రోగ్రాం అధికారులు, కళాశాల అధ్యాపకులు, ఉమ్మడి జిల్లా నుంచి వచ్చిన యువతీ యువకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా సహాయ సహకార అధికారి టైటస్‌పాల్

ఆకట్టుకున్న సైన్స్ ఫేర్

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 22: మార్కులు.. ర్యాంకుల కోసమే కాదు.. సొంత ఆలో చనలకు పదును పెడు తున్నామంటున్నారు నేటి తరం బాలలు.. చిట్టి మెదళ్లకు గట్టి పని చెబుతూ సమాజం ఎదు ర్కొంటున్న సవా ళ్లకు పరిష్కారం చూపు తున్నారు. మహ బూబ్‌నగర్‌లోని ఢిల్లీ ఒలం పిమోడ్ స్కూల్‌లో శనివారం జరిగిన సైన్స్ ఫేర్‌లో విద్యార్థులు రకరకాల ప్రదర్శనలు ఇచ్చారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఆస క్తిగా తిలకించగా తాము తయారు చేసిన వాటి గురించి వీక్షకులు, పేరెంట్స్‌కు వివరించారు. విద్యార్థులు అన్ని సబ్జెక్టులకు సంబం ధించిన విభాగాల్లో ఉపాధ్యా యుల సహాయ సహకారాలతో అద్భుత ప్రదర్శన కన బరిచారు. విద్యార్థులలో ఉన్న సృజనాత్మక తకు మెరు గుపెట్టేందుకు ఇలాంటి ప్రదర్శనలు దోహద పడతాయని పలువురు అభిప్రాయ పడ్డారు. ప్రకృతి, పర్యావరణంపై విద్యార్థులు అవగాహన కల్పించారు. విద్యార్థులు తయారు చేసిన సోలార్ సిస్టం, సేవ్ ది ప్లానెట్, సేవ్ ది ఎర్త్, సోర్స్ ఆఫ్ వాటర్, టైప్ ఆఫ్ పొల్యూ షన్స్, హైపర్ లూప్ అంబులెన్స్, స్కెల్‌టెన్ సిస్టం, రోబో2.0, ఇస్రో, గణిత, కమ్యూనికేషన్, టెక్నా లజీ, సమాచార కమ్యూనికేషన్ టెక్నాలజీ పురోగతి, పర్యావరణ హిత వైు పద్ధతులు, ఆరోగ్య పరి శుభ్రత, రవాణా తదితర అంశాలలో రూపొందించిన నమూ నాలు ప్రదర్శనలో ఉంచారు. సంతోష్, రితేశ్వర్‌రెడ్డి, మణిదీప్, అర్జున్, బిన్ని, కోమలి, సైంధవి, సహస్ర తది తరులు రూపొందించిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలి చాయి. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే ఈ విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు కరస్పాండెంట్ శోభారాణి, ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఉపా ధ్యాయ బృందం, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రదర్శనలను తిలకిస్తున్న కరస్పాండెంట్ శోభారాణి, ఉపాధ్యాయులు

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

బాలానగర్ (రా జాపూర్), మార్చి 22:కడు పులోపి భరించలేక ఓ వ్యక్తి ఆత్మ హత్య చేసుకున్న ఘటన రాజా పుల్ పోలీస్ స్టే షన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్సై శివానందం కథనం ప్రకారం.. ణాణా పరి ధి లోని రాఘవా పుల్‌కు చెందిన గుర్రాల రాజు (30) కొంతకాలంగా కడుపునొ పిత్తో బాధ పడుతున్నాడు. నొప్పిని భరిం చ్ణం కోసం మధ్యం తాగడం అలవాటుగా చేసుకు న్నాడు. శుక్రవారం రాత్రి భార్య సునీతతో కలిసి భోజనం చేశాడు. రాత్రి 10 గంటల ప్రాంతంలో పడుకోమని చెప్పి సుపీత నిద్రకు ఉపక్రమించింది. ఊర్లో సినిమా చూపిస్తున్నారు.. చూసివస్తానంటూ రాజు భార్యతో చెప్పి వెళ్లాడు. శనివారం ఉదయం 6:30 గంటల సమయంలో గ్రామ సమీపం లోని గొల్ల సుదర్శన్ వ్యవసాయ పొలంలో సర్వీసు వైరుతో చెట్టుకు ఉరేసుకుని మృతిచెం దిన రాజును గమనించిన గ్రామస్తులు సునీ తకు సమాచారం అందించారు. మృతుడి భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివానందం తెలిపారు.

ఏవీఆర్ తండాలో తొలి గ్రామసభ

భూత్పూర్, మార్చి 22: మండలంలో 19వ గ్రామ పంచాయతీగా ఏర్పడిన ఏవీఆర్‌తాం డా(ఆల మొకటేశ్వ ర్‌రెడ్డి)లో శనివారం మొదటి గ్రామస భను నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎంపీవో శ్రీదేవి మాట్లాడుతూ.. గ్రామంలో ప్రభుత్వ భూమిలేదని.. ఇక్కడ కొన్ని ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించాల్సి ఉందన్నారు. ఇందుకు తండావాసులు సహకరించాలని కోరారు.

అజిలాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ.32కోట్లు

● ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నుంచి ప్రొసీడింగ్ తీసుకుంటున్న ఎమ్మెల్యే జీఎమ్మార్

దేవరకద్ర, మార్చి 22: మండలంలోని అడవి అజిల్లా పుల్ లిఫ్ట్ ఇరి గేషన్‌కు రూ.32కోట్ల 5లక్షలు ప్రభుత్వం మంజూరు చేసి నట్లు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డితెలిపారు. శనివారం ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని కోయిల్‌సాగర్ ప్రాజెక్టు నుంచి మండలంలోని 11 గ్రామాలకు సాగునీరు అందించేందుకు నూతనంగా ఏర్పాటు చేసేందుకు కోయిల్‌సాగర్ ప్రాజెక్టు నుంచి అజిల్లా పుల్ లిఫ్ట్ ఇరిగేషన్‌కు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో మండలంలోని అజిల్లాపూర్, గద్దెగూడెం, వెంక టాయపల్లి, దేవరకద్ర, చౌదర్‌పల్లి తదితర గ్రామాల్లో రైతు లకు సాగు నీరు కష్టం తీరనుందన్నారు. దీంతో 11 గ్రామాల్లో దాదాపు 10వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు విలుం టుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ డ్డి నుంచి ప్రొసీడింగ్‌ను అందుకున్నారు.

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

దేవరకద్ర, మార్చి 22: రంజాన్‌లో ముస్లింలు నిర్వహించే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే మధు సూదన్‌రెడ్డి అన్నారు. శనివారం మాజీ కోఆప్షన్ ఫారుఖ్ ఆధ్వ ర్యంలో స్థానిక జామియా మజీద్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు, ముస్లింలు పాల్గొన్నారు.

ఫుడ్‌కోర్టులో తనిఖీలు

జడ్చర్లటౌన్, మార్చి22: పట్టణంలోని గజ ఫుడ్‌కోర్టులో శని వారం ఫుడ్ సేఫ్టీ అధికారి మనోజ్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఫుడ్ కోర్టులో అమ్ము తున్న బిర్యా నీలో బొద్దింక పడిందన్న ఫిర్యాదుపై విచారణలో భాగంగా ఆయన తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఫుడ్‌కోర్టులో పరిశుభ్రత ప్రమాణాలను ఏ విధంగా పాటిస్తున్నా రన్న విషయాలను పరిశీలించారు. బిర్యానీతోపాటు ఇతర తిను పదార్థాలను నాణ్యతా ప్రమా ణాలకు లోబడి ఉన్నదా లేదా అనే విషయాన్ని నిర్ధారించేందుకు షాంపిల్స్‌ను సేకరించారు. వివిధ తినుపదార్థాల షాంపిల్స్ సేకరించి స్టేట్‌ఫుడ్ ల్యాబరేట రీకి పంపి స్తున్నట్లు ఆయన తెలిపారు. తినుపదార్థాల్లో కల్తీ ఉన్నట్లు నిర్ధా రణ అయితే కేసులు నమోదు చేస్తామని మనోజ్ తెలిపారు.

యువకుడిపై కేసు నమోదు

నవాబ్‌పేట, మార్చి 22: జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డిపై అసత్య వ్యాఖ్యలు చేస్తూ.. కించ పరిచే విధంగా పోస్టింగ్ పెట్టిన నవాబ్‌పేట మండల కేంద్రానికి చెందిన యువకుడు చలువాది బాలస్వామిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. నవాబ్‌పేటకు చెందిన బాలస్వామి శని వారం వివిధ వాట్సాప్ గ్రూపుల్లో ఎమ్మెల్యేపై లేని పోని అసత్య ఆరోపణలు చేస్తూ పోస్టింగ్ పెట్టాడు. నీలకంఠం అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. సోషల్ మీడి యాల్లో ఎవరైనా లేని పోని పోస్టిం గ్‌లు పెడితే కఠిన చర్యలు తీసుకుం టామని ఎస్సై విక్రమ్ హెచ్చరించారు.

పాము కాటుతో మహిళ మృతి

మరికల్, మార్చి 22: పాము కాటుతో మహిళ మృతిచెందగా, చిన్నారులు అనా ఢ్యమైన ఘటన శనివారం మండలంలోని గాజుల య్యతండాలో చోటు చేసుకున్నది. గ్రామస్తుల కథనం మేరకు వివ రాలిలా.. గాజులయ్యతం డకు చెందిన డెగావత్ లక్ష్మీ వంటచేసు కోవ డానికి పొయ్యిల కట్టెలకు పొలానికి వెళ్లగా పొలంలో పాము కాటుకు గురైంది. గమనించిన లక్ష్మి గ్రామంలోకి వచ్చి గ్రామస్తు లకు తెలుపగా దవా ఖానకు తరలించే లోపే మృతిచెందింది. లక్ష్మీ భర్త 7ఏళ్ల కింద మృతిచెందడంతో ఇద్దరు చిన్నారులు ఆనాథల య్యారు. మహేశ్ బాబు, రేణుక ఆనా ఢ్యుగా మిగిలారు. పేదకు టుం బానికి చెందిన లక్ష్మిమృతితో గాజులయ్యతండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆనాథలైన చిన్నారులకు ఆదుకోవా లని గ్రామస్తులు కోరు తున్నారు.

బీఆర్ఎస్వీ నాయకుల ముందస్తు అరెస్టు

పోలీసుల అదుపులో బీఆర్ఎస్వీ నాయకులు

ధన్వాడ, మార్చి 22: విద్యారంగానికి 15శాతం బడ్జెట్ కేటా యించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు చలో అసెంబ్లీకి తరలి వెళ్లకుండా శనివారం స్థానిక పోలీ సులు బీఆర్ఎస్వీ నాయకులను ముందస్తుగా అరెస్టుచేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ నాయకులు ఇర్ఫాన్, వెంకటేశ్ మట్లాడుతూ.. పేద విద్యార్థులకు ఫీజు రియిం బ్స్ మెంట్ బకాయి చెల్లించాలని, 15శాతం నిధులు విద్యారంగానికి కేటా యించాలని డిమాండ్ చేశారు. పోలీసుల అరెస్టులను బీఆర్ ఎస్ నాయకులు ఖండించారు.

డీవైఎస్వో ఆఫీస్‌కు కబడ్డీ మ్యాట్స్

మహ బూబ్‌నగర్ అర్బన్, మార్చి 22: జిల్లా యువజన క్రీడా శాఖ కార్యాలయానికి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ హైదరా బాద్ నుంచి శనివారం రూ.7.35 లక్షల కబడ్డీ సింథటిక్ మ్యాట్స్ వచ్చినట్లు డీవైఎస్వో శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జిల్లాలోని కబడ్డీ క్రీడాకారులకు మ్యాట్స్ ఎంతో ఉపయో గపడు తాయన్నారు. మ్యాట్స్‌పై ప్రాక్టిస్ చేస్తూ జాతీయ, అంతర్జా తీయ స్థాయి పోటీల్లో రాణిం చ్ణచ్చాన్నారు. క్రీడాకారులు వీటిని ఉప యోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఒలింపిక్ సంఘం జిల్లా అధ్య క్షుడు ఎన్‌పీ వెంకటేశ్, కురుమూర్తి, సునీల్, అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

మందకృష్ణ పోరాట ఫలమే ఎస్సీ వర్గీకరణ

భూత్పూర్, మార్చి 22: మందకృష్ణ పోరాట ఫలితంగా అసెం బ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును అమోదించినట్లు ఎమ్మా ర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మందకృష్ణ 25ఏండ్ల నుంచి ఎన్నో ఉద్యమాలు చేసి మాదిగ జాతి అభివృద్ధికి కృషి చేశారని పేర్కొన్నారు. ఇప్పుడు రాజకీయ పార్టీలు కలిసి రావడం సంతో షకరమన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నర్సిం హులు, గడ్డం రాములు, మండల నాయకులు యాదయ్య, కాన్షీరాం, రాములు, అంజి, రామ, ప్రేమ్‌కుమార్, చిన్నా తది తరులు పాల్గొన్నారు.

ఉదండాపూర్‌లో ఏక్‌భారత్-శ్రేష్ఠభారత్ కార్యక్రమం

జడ్చర్లటౌన్, మార్చి 22: భిన్నత్వంలో ఏకత్వం అనే భావన కలిగిఉండటమే భారత దేశ గొప్పదనమని జడ్చర్ల పట్టణ సీఐ కమలాకర్ అన్నారు. జడ్చర్ల మండలంలోని ఉదండా పుల్ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం ఏక్ భారత్-శ్రేష్ఠభారత్ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్చర్ల పట్టణ సీఐ కమలాకర్ పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. దేశంలోని వివిధ రాష్ట్రాల సంస్కృతులు, సాంప్రదా యాలు, ఆచార వ్యవ హారాలపై అవగాహన కల్పించుకోవాలన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలను గురించి అవగాహన కల్పించుకోవడంతో పాటు వారి సరిహద్దులను తెలుసకోవాలని సూచిం చారు. అనంతరం పాఠశాల విద్యార్థులు మహారా ష్ట్రీయుల వంటకాలను తయారు చేశారు. అలాగే మహారా ష్ట్రీయుల వేషధారణలను ధరించి మరాఠీ పాటలకు నృత్యాలు చేశారు. చిత్ర ళీనం పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం సుధాకర్ రెడ్డి, ఏఏపీసీ అధ్య క్షురాలు పుష్ప, ఉపా ధ్యా యులు సురేం ద్రనాథ్, పాండునాయక్, రాందాస్, రామే శ్వరి, రమాదేవి, హిమ బిందు, ప్రియదర్శిని, అర్చన, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

ఏక్‌భారత్-శ్రేష్ఠభారత్‌లో పాల్గొన్న విద్యార్థులు

కార్మికుల సమస్యలపై పోరాడితే అరెస్టులు చేస్తారా?

మహబూ బ్‌నగర్ అర్బన్, మార్చి 22: కార్మికులు తమ సమస్యల కోసం పోరాడు తుంటే ప్రభుత్వం అక్ర మంగా అరెస్టు చేయ డాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, గోపాల్ అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కార్మి కులు, సీఐటీయూ నాయకులు శుక్రవారం హైదరాబా ద్‌లోని ఇందిరా పార్క్ మహాధర్నాకు వెళ్తుంటే పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. అరెస్టుకు నిరసనగా శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ చౌర స్తాలో ధర్నా చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఐ టీయూ నాయకులు రాజ్‌కుమార్, నర్సింహులు, భూదేవి, లక్ష్మమ్మ, జ్యోతి, వెంకటమ్మ, భీమమ్మ తదిత రులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

నారాయణపేట టౌన్, మార్చి 22: కార్మికుల హక్కుల సాధనలో భాగంగా చలో హైదరా బాద్‌బహిరంగ సభకు బయలు దేరు తరన్న కారణంతో శుక్ర, శనివారాల్లో జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన సీఐటీయూ నాయకుల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం, హమాలీ యూనియన్ నాయకులు అశోక్, రవి అన్నారు. రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాల్లో భాగంగా శనివారం పట్టణంలోని సత్యనారాయణ చౌర స్తాలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రవికుమార్, ఏసు తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్: ఆర్‌అండ్‌బీ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న కార్మికులు

పేట: నల్లబ్యాడ్జీలతో నిరసనలో పాల్గొన్న హమాలీ యూనియన్ నాయకులు

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా,Syed Shakeer Basha S/o Syed Mohammed Jiya Basha,aged 50years,Occ: Business, R/o Nagarkurnool Dist. **Applicant / Borrower,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇచ్చి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసి యున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంత రములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:

All that the part & Parcel of residential house No.13-101, Ward no.13, RCC roof along with open place, extent 220 Sq. yards, RCC roof plinth area 388 Sq. fts.,situated within the limits of Nagarkurnool town Municipality.

Bounded by: East: Colony road,**West:**Colony road, **North:** Sheri, **South:** Colony road.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా,Smt.Zareena Begum W/o M.A.Saleem, aged 50 years, Occ: House hold, R/o H.No.10-90/11,Marlu,Mahabubagar **Applicant/ Borrower,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసి యున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంత రములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తదుపరి వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:

All that the part & Parcel of un numbered residential house Constructed in Sy.No. 166, exent 150 Sq.yards RCC roof plinth area 460 Sq.fts.,situated within the limits of kokat road, Tandur, Tandur Municipality, Vikarabad Dist.

Bounded by: East: Plot no.13 in Sy.no.166,**West:** House of Sambashiva Rao,**North:** Land in Sy.no.163&164, **South:** PWDR & B Kokat road.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Mallela Pushpa Reddy W/o Mallela Srinivas Reddy, age:38, Occ: Business, R/o H.No. 5-52, Gundumal Village, Gundumal Vill & Mdl, Narayapet Dist., **Applicant / Borrower,** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీ కరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential house bearing house No.5-112